RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి : 13 సంచిక : 371 | ఆదివారం 03 మే 2026 | ఎడిటర్ : బట్టు లక్ష్మీనారాయణ, | పేజీలు : 6 వెల : రూ. 5.00

Hyderabad, Vijayawada, Vishakapatnam Tirupathi, Ananthapuram,Guntur,Nellor,Ongole,kadapa, Medak, Sangareddy, Siddipet, Nalagonda, Karimnagar,

## బెంగాల్‌లో ప్రశాంతంగా ముగిసిన

# రీపోలింగ్..

## భారీగా ఓటింగ్ నమోదు

పశ్చిమ బెంగాల్‌లోని 15 పోలింగ్ బూత్‌లలో రీపోలింగ్

సాయంత్రం 5 గంటలకే సగటున 86.90 శాతం పోలింగ్ నమోదు

తుది పోలింగ్ శాతం 90కి పైగా ఉంటుందని అధికారుల అంచనా

కేంద్ర, రాష్ట్ర బలగాల భారీ భద్రత మధ్య పోలింగ్ ప్రక్రియ పూర్తి

మే 4న ఓట్ల లెక్కింపు, అదే రోజు ఫలితాల వెల్లడి



పశ్చిమ బెంగాల్‌లోని దక్షిణ 24 పరగణాల జిల్లాలో రెండు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 15 పోలింగ్ బూత్‌లలో శనివారం నిర్వహించిన రీపోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్, సాయంత్రం 6 గంటల వరకు ఎలాంటి ఉద్రిక్తతలు, అవాంఛనీయ ఘటనలు లేకుండా పూర్తయింది. కేంద్ర బలగాలు, రాష్ట్ర పోలీసుల కట్టుదిట్టమైన భద్రత నడుమ ఈ ప్రక్రియ జరిగింది.సాయంత్రం 5 గంటల సమయానికి 15 బూత్‌లలో కలిపి సగటున 86.90 శాతం ఓటింగ్ నమోదైంది. మగ్రాహత్ (పశ్చిమ) నియోజకవర్గంలోని 11 బూత్‌లలో 86.11 శాతం, డైమండ్ హార్బర్ నియోజకవర్గంలోని 4 బూత్‌లలో 87.60 శాతం పోలింగ్ నమోదైనట్లు పశ్చిమ బెంగాల్ ముఖ్య ఎన్నికల అధికారి కార్యాలయం వెల్లడించింది. తుది గణాంకాలు తేలిన తర్వాత పోలింగ్ శాతం 90కి పైగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. రీపోలింగ్‌లో ఇది చాలా అధికమని వారు పేర్కొన్నారు.ఈసారి రెండు దశల్లో (ఏప్రిల్ 23, 29) జరిగిన బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో సగటున 93 శాతం పోలింగ్ నమోదై స్వాతంత్ర్యం తర్వాత కొత్త రికార్డు సృష్టించింది. మే 4వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనుండగా, అదే రోజు ఫలితాలు వెలువడనున్నాయి. ఎగ్జిట్ పోల్స్ చాలా వరకు... 15 ఏళ్ల తృణమూల్ కాంగ్రెస్ పాలనకు ముగింపు పలికి, బీజేపీ అధికారంలోకి వస్తుందని అంచనా వేసిన విషయం తెలిసిందే.

## లోకేశ్ పై వెంకయ్యనాయుడు

# ప్రశంసలు

పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఘనతను ప్రశంసించిన వెంకయ్యనాయుడు

లోకేశ్ తీసుకుంటున్న చర్యలు బాగున్నాయని ప్రశంస

తల్లిదండ్రులు పిల్లలకు సమయం కేటాయించడం లేదని ఆవేదన

ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పనితీరుపై భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రశంసల జల్లు కురిపించారు. నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం గొలగమూడిలో ఈరోజు పర్యటించిన ఆయన, శ్రీ భగవాన్ వెంకయ్యస్వామి జీవిత చరిత్ర 'విశ్వంభరుడు' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్య, కుటుంబం మరియు సామాజిక విలువలపై ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.రాష్ట్ర విద్యాశాఖలో వస్తున్న మార్పులను వెంకయ్యనాయుడు ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సాధించిన ఘనతను ఆయన కొనియాడారు. విద్యాశాఖ మంత్రిగా లోకేశ్ తీసుకుంటున్న చర్యలు బాగున్నాయని, మంచి పనులు చేసే వారిని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని ఆయన సూచించారు.ఇక, "నా కుమారుడు హర్షవర్ధన్, కుమార్తె దీపా వెంకట్‌ల వ్యాపారాల్లో నేను జోక్యం చేసుకోను. నా రాజకీయాల్లోకి వారు రావొద్దు అని మా మధ్య ఒక గౌరవ ఒప్పందం ఉంది" అని ఆయన తెలిపారు. నేటి కాలంలో తల్లిదండ్రులు పిల్లలకు సమయాన్ని కేటాయించడం లేదని,



టీవీలు, మొబైళ్లకే పరిమితం అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలతో గడపడం ద్వారానే మంచి విలువలను అందించగలమని పేర్కొన్నారు.ప్రస్తుత సమాజంలోని పరిస్థితులపై వెంకయ్యనాయుడు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రోజూ పత్రికల్లో వస్తున్న కొన్ని వార్తలను చూస్తుంటే సిగ్గేస్తోందని, పాశ్చాత్య వ్యామోహంలో పడి మన సంస్కృతిని విస్మరిస్తున్నామని మండిపడ్డారు. సమాజం గతితప్పినప్పుడే యోగి భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి వంటి మహానుభావులు జన్మిస్తారని, ఆధ్యాత్మికత వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని చెప్పారు

# కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రాదు..

## ప్రజలు మరో 20 ఏళ్లు ఓటు వేయరు: కేటీఆర్

రాష్ట్రంలో కాంగ్రెస్ అవినీతి బాగా పెరిగిపోయిందని ఆరోపణ

కాంగ్రెస్ అరాచకాలపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని మండిపాటు

బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందన్న కేటీఆర్

కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నేతలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ రెండున్నరేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలు, అవినీతి, కుంభకోణాలను చూసి ప్రజలు మరో ఇరవై ఏళ్లు ఆ పార్టీకి ఓటు వేయరని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకుల అవినీతి బాగా పెరిగిపోయిందని అన్నారు.ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు ఇచ్చిందని, ఇప్పుడు చేతులెత్తేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ చేస్తున్న అరాచకాలు చూసిన ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని అన్నారు. నిన్న మోదీ ప్రభుత్వం వాణిజ్య సిలిండర్‌పై సుమారు రూ.993 పెంచిందని, ప్రజా వ్యతిరేక విధానాలకు ఇదే నిదర్శనమని అన్నారు. గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ ఎక్కడికక్కడ నిరసనలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు.



# చంద్రబాబుకు అమరావతిపై ఉన్న ప్రేమ ప్రజలపై లేదు: విడదల రజిని

కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్తగా ఒక్క పెన్షన్ కూడా ఇవ్వలేదన్న రజిని

అమరావతి నిర్మాణం పేరుతో పెద్ద ఎత్తున దోపిడీ జరుగుతోందని ఆరోపణ

జగన్ పాలనలో అన్ని వర్గాలకు మేలు జరిగిందని వ్యాఖ్య



కూటమి ప్రభుత్వంపై వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి విడదల రజని నిప్పులు చెరిగారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకి అమరావతిలోని అద్దాల మేడలపై ఉన్న ప్రేమ సామాన్య ప్రజలపై లేదని ఆమె మండిపడ్డారు. అధికారంలోకి వచ్చాక కనీసం ఒక్క కొత్త పెన్షన్ అయినా ఇచ్చారా అని ప్రశ్నించిన ఆమె, జగన్ హయాంలో 66 లక్షలకు పైగా ఉన్న పెన్షన్లలో ఇప్పుడు ఏకంగా 6 లక్షల పెన్షన్లను కట్ చేశారని ఆరోపించారు. 50 ఏళ్లు దాటిన వారికి పెన్షన్ ఇస్తామన్న హామీని కూడా గాలికి వదిలేశారని విమర్శించారు.ఒకవైపు రికార్డు స్థాయిలో అప్పులు చేస్తూ, ఆ నిధులను చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ తమ విలాసాల కోసం, ప్రత్యేక విమానాలు, హెలికాప్టర్ల ప్రయాణాల కోసం వృథా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి నిర్మాణాల పేరుతో పెద్ద ఎత్తున దోపిడీ జరుగుతోందని, అడుగుకు రూ.18,500 పైనే ఖర్చు చేయడం దేశంలో ఎక్కడా లేని విడ్డూరమని రజిని పేర్కొన్నారు. కేవలం అక్కడ అద్దాల కోసమే రూ.2,500 కోట్లు ఖర్చు చేసే బదులు, ఆ నిధులతో మెడికల్ కాలేజీలు పూర్తి చేయవచ్చని, ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించవచ్చని ఆమె సూచించారు. ఆరోగ్యశ్రీకి రూ.4 వేల కోట్ల బకాయిలు పెట్టి సామాన్యుడి వైద్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని, దీనిపై ప్రశ్నిస్తే అమరావతికి వ్యతిరేకం అంటూ విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ పాలనలో అన్ని వర్గాలకు మేలు జరిగిందని అన్నారు.

# హైదరాబాద్‌లో పవన్ కల్యాణ్‌ను పరామర్శించిన సీఎం చంద్రబాబు

గత కొంతకాలంగా పవన్ కు అనారోగ్య సమస్యలు-ఇటీవలే హైదరాబాద్‌లో శస్త్రచికిత్స

హైదరాబాద్‌లోని పవన్ నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసిన చంద్రబాబు

శస్త్రచికిత్స నేపథ్యంలో తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచన

తన నివాసానికి వచ్చిన చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన పవన్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను పరామర్శించారు. ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న పవన్ కల్యాణ్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం చంద్రబాబు జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసానికి వెళ్లారు.ముఖ్యమంత్రి చంద్రబాబుకు పవన్ కల్యాణ్, ఆయన భార్య అనా కొణిదెల సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పవన్ ఆరోగ్య పరిస్థితిని చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. శస్త్రచికిత్సకు సంబంధించిన వివరాలపై ఆరా తీశారు. ఆరోగ్యం పూర్తిగా కుదుటపడే వరకు తగిన విశ్రాంతి తీసుకోవాలని పవన్‌కు సూచించారు.ఈ సందర్భంగా ఇరువురు నేతలు కాసేపు సమావేశమై రాష్ట్రంలోని తాజా పరిస్థితులపై క్లుప్తంగా చర్చించుకున్నట్లు



సమాచారం. తన ఆరోగ్యం గురించి తెలుసుకునేందుకు స్వయంగా నివాసానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు పవన్ కల్యాణ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

RNI No Tel / 2012 /4241
# హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in

ఆదివారం 03 మే 2026

# రేపల్లెకు అదనపు రైల్వే సౌకర్యములు కల్పించండి.

## రేపల్లె పట్టణాభివృద్ధి సంఘ కార్యదర్శి సివి మోహన్ రావు

బాపట్ల జిల్లా రేపల్లె .¯ ప్రతినిధి మే 2

బాపట్ల జిల్లా, రేపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలో వున్న, పల్లెకోన గ్రామము వరకు సి ఆర్ డి ఏ పరిధి ఉన్నందున అనేక పనుల నిమిత్తము నిత్యము అమరావతికి, సెక్రటేరియట్ కు ఈ ప్రాంత ప్రజలు వెళ్లవలసి వున్నందున, "అమృత భారత్ స్టేషన్ స్కీమ్" క్రింద రేపల్లె స్టేషన్ అభివృద్ధి పనులు పూర్తి కానందున, రేపల్లె ప్రాంత రైల్వే ప్రయాణికులకు ఈ అదనపు సౌకర్యములు కల్పించవలసినదిగా రేపల్లె పట్టణాభివృద్ధి సంఘం కార్యదర్శి సివి మోహన్ రావు ఒక ప్రకటనలో కోరారు

17626 డెల్టా ఎక్స్ప్రెస్ ను లింగంపల్లికి ఉదయం 5.30 గంటలకు చేరుటకు గాను,

12748 పల్నాడు ఎక్స్ప్రెస్ కు లింకు ట్రైన్ గా 67235 గుంటూరు తెనాలి ప్యాసింజర్ ట్రైన్ ను నడుపవలసినదిగాను,

67239 మార్కాపూర్ రోడ్డు తెనాలి ప్యాసింజర్ కు లింక్ ట్రైన్ గా 67 2 31 తెనాలి రేపల్లె ట్రైన్ నడుపవలసినదిగాను,

67213, 67214 పాసింజర్ లను, 67221, 67222 ప్యాసింజర్ రైళ్లను విజయవాడ-రేపల్లె-విజయవాడమధ్య నడుపుటకు గాను,

గం.18.45 లకు విజయవాడ తెనాలి రేపల్లె ఈ విజయవాడ లకు అదనపు రైల్ సౌకర్యము కల్పించవలసినదిగాను

రేపల్లె రైల్వే స్టేషన్ ఏరియాలో "పిట్ "సౌకర్యం కల్పించుటకు గాను,

మచిలీపట్నం-రేపల్లె- నిజాంపట్నం-బాపట్ల రైల్వే లైన్ ఏర్పాటు చేయుటకుగాను, రేపల్లె- తెనాలి మధ్య 2వ లైన్ ఏర్పాటు చేయుటకుగాను,

రాష్ట్ర రెవిన్యూ శాఖమాత్యులు అనగాని సత్యసప్రసాద్ బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ , రేపల్లె రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి అవుటకు పై సౌకర్యములు కల్పించుటకు, జనరల్ మేనేజర్ సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజనల్ మేనేజర్ గుంటూరు



విజయవాడ వారలను సంప్రదించి, తగిన చర్యలు తీసుకొన వలసినదిగా పట్టణాభివృద్ధి సంఘం తరఫున ప్రజాప్రతినిధులను రైల్వే ఉన్నతాధికారులను మోహన్ రావు కోరారు




# ఇండ్ల జాబితా గణనను పర్యవేక్షించిన ఛార్జ్ ఆఫీసర్

తూర్పు కిరణం న్యూస్ ఉలవపాడు శనివారం మే 02: ఉలవపాడు మండలం ఛార్జ్ ఆఫీసర్ ఏవి రవి శంకర్ ఉలవపాడు లోని హౌస్ లిస్టింగ్ బ్లాక్ నంబర్లు 0050 మరియు 0060 ని ఆకస్మిఖంగా ఇండ్ల గణన చేస్తున్న ఎన్యూమరేటర్ లు సరిగా సెన్సస్ నెంబర్ లు ఇస్తున్నారో లేదా లేఅవుట్ మ్యాప్ ఏవిధంగా గీశారు లేఔట్ మ్యాప్ ప్రకారం గణన నిర్వహిస్తున్నారా లేదా అని తనిఖీ చేయడం జరిగింది పై కార్యక్రమంలో సూపర్వైజర్ లు పవన్ కుమార్ కార్తీక్ పేరయ్య ఎన్యూమరేటర్ లు బద్రి అంజనీ వెంకట లక్ష్మి మరియు ఏఎస్ఓ పుష్పలత పాల్గొన్నారు ప్రజలందరూ ఇండ్ల గణన లో సెన్సస్ సిబ్బందికి సహకరించి వారి వివరములు నమోదు చేసుకోవాలని ఛార్జ్ ఆఫీసర్ ఏ వి రవి శంకర్ తెలిపారు

# లయన్ దివంగత దాసరి స్వతంత్ర ప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్నంలో చలివేంద్రం ప్రారంభం

రేపల్లె



రోజురోజుకు పెరుగుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకుని ప్రజల దాహార్తిని తీర్చడానికి రేపల్లె పట్టణ రింగురోడ్డు సెంటర్లో లయన్ దివంగత దాసరి స్వతంత్ర ప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు రేపల్లె మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ విశ్వనాథ్ గుప్తా చలివేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో చలివేంద్రాలను ప్రారంభించడం వలన ఎంతోమందికి సేవ చేసిన వారవుతారన్నారు దాసరి స్వతంత్ర ప్రసాద్ మాస్టారు సేవలను ఈ సందర్భంగా విశ్వనాథ గుప్త కొనియాడారు ట్రస్ట్ అధ్యక్షురాలు దాసరి ఝాన్సీ లక్ష్మి మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా చలివేంద్రాలను ఏర్పాటు చేస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో సిహెచ్ లక్ష్మి డి శ్రీలక్ష్మి డి . రాంబాబు డి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# రేపల్లె పట్టణంలో త్రాగునీటి సరఫరాకు 49 లక్షలు కేటాయింపు

## మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు

రేపల్లె ...



ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున రేపల్లె పట్టణ పరిధిలో త్రాగునీరు సరఫరా కోసం పురపాలక సంఘం ద్వారా 49 లక్షలు కేటాయించినట్లు మున్సిపల్ కమిషనర్ కాకర్ల సాంబశివరావు తెలిపారు తొమ్మిది లక్షలతో 45 రోజులపాటు 11 చలివేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు 30 లక్షలు తో నూతన పైపులైన్ నిర్మాణం చేసి పట్టణంలో. త్రాగునీరు సరఫరా చేస్తున్నామన్నారు

# దివంగత మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావుకు ఘన నివాళులు



రేపల్లె ..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లై శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తండ్రి మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరావు స్వర్గస్తులు అయిన సందర్భంగా అయన నివాసంలో తెలుగుదేశం జనసేన నాయకులు ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థిస్తూ వాళ్ల కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియచేసినారు.సంతాపం తెలిపిన వారిలో రేపల్లె చైతన్య వేదిక అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ, నాయకులు కొండపల్లి వెంకటేశ్వరరావు, పాతూరి రాము, ఉన్నం వెంకట్, ప్రభాకర్ గారు వెంకట్ ,. వెంకటరాజు సంతాపం తెలియజేశారు

# భీమవరం హైస్కూల్ పదవ తరగతి లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల ను అభినందించిన అధికారులు గ్రామ పెద్దలు



తూర్పు కిరణం న్యూస్ ఉలవపాడు శనివారం మే 02:ఉలవపాడు మండలం భీమవరం పంచాయతీ కార్యాలయం ఆవరణలో, భీమవరం జిల్లా పరిషత్ హై స్కూల్ కు సంబంధించి 2026 పదవ తరగతి ఫలితాల లో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థుల అభినందన కార్యక్రమం పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ డి. విజయకుమార్ అధ్యక్షతన గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ కృషి పట్టుదలతో సాధించిన విజయాలను భవిష్యత్ లోను కొనసాగించాలని, లక్ష్యం నిర్దేశించుకొని ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. అలాగే ప్రయివేట్ స్కూల్స్ కు ధీటుగా ప్రభుత్వ స్కూల్ నుండి ఉత్తమ ఫలితాలు సాధించిన స్కూల్ యాజమాన్యం ను అభినందించడం జరిగింది. జిల్లా పరిషత్ హైస్కూల్ హెడ్ మాస్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ స్కూల్ లో చేర్పించాలని, సరైన విధానం లో శిక్షణ నిచ్చి, విద్యతో పాటు క్రమశిక్షణ నేర్పించి ఉత్తమ విద్యతో పాటు ఉత్తమ పౌరులు గా తీర్చి దిద్దుతాము అని ఈ సంవత్సరం కంటే రాబోవు సంవత్సరం మెరుగైన ఫలితాలు సాధిస్తాము అని తెలియజేసారు. తదనంతరం 569 మార్కులు సాధించిన దేవండ్ల అనురాధను శాలువా తో కప్పి 3000 పారితోషికం అందించి గ్రామ నాయకులు గణపతి రాజు వెంకట చలపతి రావు అభినందించారు అలాగే ద్వితీయ స్థానం సాధించిన కొలకలపూడి హర్షవర్ధన్ రెడ్డిని కాకర్లపూడి వెంకట్రామరాజు శాలువ కప్పి 2000 నగదు అందించి సత్కరించారు. తృతీయ స్థానం సాధించిన విద్యార్థి గోళ్ళ హేమంత్ కుమార్ ను గ్రామ పార్టీ అధ్యక్షులు జాజుల రవి శాలువ కప్పి 1000 నగదు తో సత్కరించారు. భీమవరం హై స్కూల్ నందు తొలిసారి కృష్ణాపురం ఎస్టీ కాలని కి చెందిన విద్యార్థిని పొట్లూరి చెంచులక్ష్మి ఉత్తీర్ణత సాధించినందున పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారు 1000 రూపాయిలు ప్రోత్సాహక నగదును అందించి శాళువతో కప్పి సత్కరించారు. దీనితో పాటుగా స్థానిక ఎరువుల డీలరు కొత్త శ్రీనివాసులు రెడ్డి ఉత్తమ ప్రతిభ సాధించిన నలుగురికి 2000 రూపాయిలు నగదు ప్రోత్సాహం అందించారు. ఈ విద్యార్థుల అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసిన స్పెషల్ ఆఫీసర్ ని, మరియు గ్రామ పంచాయతీ సిబ్బందిని, గ్రామ పెద్దలను భీమవరం జిల్లా పరిషత్ హైస్కూల్ తరుపున కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు పాలవెల్లి అమర్నాథ్ రెడ్డి , మల్లవరపు కోటిరెడ్డి , గ్రామ పంచాయతీ సెక్రటరీలు పోలయ్య, ప్రవీణ్ , స్వర్ణ గ్రామం సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గుడికల్ రోడ్డు పరిధిలో శివ శంకర్ ఫెర్టిలైజర్స్ షాపులో తనిఖీలు.

## నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి ఎం.శివశంకర్







ఎమ్మిగనూరు మే 2

బయో స్టిములెంట్ మందులు విలువ రూ 4,41,823. అమ్మకాలు నిలుపుదల చేయడమైనది.

ఎమ్మిగనూరు లో ఉన్న శివశంకర్ ఫెర్టిలైజర్స్, గుడికల్ రోడ్డు లో తనిఖీలో భాగంగా మండల వ్యవసాయ అధికారి శివశంకర్ విత్తన దుకాణంలో తనిఖీలు చేయడమైనది, ప్రతి డీలరు కచ్చితంగా బయో స్టిములెంట్ అన్నీ కూడా ఫామ్-౹2 ఆతరైజేషన్ లెటర్ కమిషనర్ నుండి వచ్చిన మాత్రమే రైతులకు విక్రయించాలి అటువంటి ఏమి సోర్స్ లేకుండా రైతులకు విక్రయించడానికి వీల్లేదు, హైకోర్టు ఆదేశాల ప్రకారం మరియు అగ్రికల్చర్ కమిషన్ ఆదేశం ప్రకారం ప్రతి బయో స్టిములెంట్ కంపెనీ ఫామ్-౹2 లో ఆథరైషన్ తీసుకోవాలి అలా తీసుకున్న తర్వాత ప్రతి డీలర్ కూడా ఫెర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్(ఖీజూ) ప్రకారం ఫెర్టిలైజర్ లైసెన్సులో ఫాం- ఓ ఇంక్లూడ్ చేసుకున్న తర్వాత మాత్రమే రైతులకు విక్రయించాలి కావున మండలంలో ప్రతి డీలర్ దగ్గర ఉన్న బయోస్టిములెంట్ అన్ని కూడా అమ్మకాలు నిలుపుదల చేయడమైన, ఇందులో భాగంగా ఈరోజు శివశంకర్ ఫెర్టిలైజర్స్ గుడికల్ రోడ్ లో ఉన్నబయోమందులు మొత్తం విలువ రూ 4,41,823/- అమ్మకాలు నిలుపుదల చేయడమైనది.ఎమ్మిగనూరు మండలంలోని ప్రతి డీలర్ కూడా కచ్చితంగా ఇటువంటి కమిషనర్ ఇచ్చినటువంటి ఆథరైజేషన్ ఉంటేనే అమ్మకాలు చేయండి లేదంటే డీలర్లు అందరూ తక్షణమే అమ్మకాలు నిలుపుదల చేయాలని డీలర్లను కోరడమైనది.ఎమ్. శివ శంకర్.మండల వ్యవసాయ అధికారి ఎమ్మిగనూరు.

# బాపట్ల జిల్లా వ్యవసాయ అధికారిగా లక్ష్మి బాధ్యతలు స్వీకరణ



బాపట్ల జిల్లా ఇన్చార్జి రేపల్లె ప్రతినిధిబాపట్ల జిల్లా నూతన వ్యవసాయ అధికారిగా ఏ లక్ష్మి బాధ్యతలు స్వీకరించారు గతంలో బాపట్ల ఏడిఏ గా పనిచేసిన ఆమె బదిలీపై వివిధ ప్రాంతాల్లో పనిచేసే పదోన్నతి పొంది నూతన జిల్లా అధికారిగా నియమితులయ్యారు కొంతకాలంగా రేపల్లె సబ్ డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులుగా లక్ష్మి రేపల్లె ప్రాంతంలో పనిచేశారు జిల్లాలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు రైతులకు వ్యవసాయ రంగంపై మెరుగైన సలహాలు సూచనలు అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు

# రేపల్లె మండలం న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ విజ్ఞాన అవగాహన కార్యక్రమం

రేపల్లె .. మారిన చట్టాల పట్ల ఆటో డ్రైవర్లు భవన నిర్మాణ కార్మికులు వేర్ హౌస్ గోడౌన్ ఇతర రంగాలలో పనిచేస్తున్న కార్మికులు చట్టాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని రేపల్లె మండల పారా లీగల్ వాలంటీర్లు చెన్ను నాగమల్లేశ్వరరావు రాచా బత్తుని శ్రీనివాసరావు లు అన్నారు శనివారం రేపల్లె రైల్వే స్టేషన్ వద్ద రేపల్లి మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ విజ్ఞాన అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు భవన నిర్మాణ కార్మికులు ఇతర రంగాలలో పనిచేస్తున్న కార్మికులు పాల్గొన్నారు ఈ సందర్భంగా పిఎల్వీలు నాగమల్లేశ్వరరావు శ్రీనివాసరావు లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు చట్టాలు గురించి వారికి వివరించారు ఇటీవల కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్ లు వలన కార్మికులకు కలిగే నష్టాలు ప్రయోజనాలు వాటి అమలు జరుగుతున్న తీరు పట్ల అవగాహన కల్పిస్తూ వివరించడం జరిగింది మారిన చట్టాలు గురించి కార్మికులు ఆటో డ్రైవర్లు ఇతర అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికులు పూర్తి అవగాహన కలిగి ఉండి వాటికి అనుగుణంగా నడుచుకోవాలని అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ విశ్వనాథపల్లి వెంకటేశ్వరరావు పోలి మెట్ల నాగేశ్వరరావు ఆటో డ్రైవర్లు అండ్ వర్కర్స్ యూ[illegible]మన్ [illegible]రేష్ రవి ...కృష్ణ... [illegible]టేష్ చ[illegible] ఉమామహేశ్వరరావు పాండు కృష్ణమూర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
ఆదివారం 03 మే 2026

# అర్హులందరికీ పథకాలే ప్రభుత్వ విజయానికి పునాది: ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

## -ప్రజాపాలన లక్ష్య సాధనకు అధికారులే కీలకం బొంగ్లూర్ సమావేశంలో స్పష్టీకరణ

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 2:-
ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరినప్పుడే పరిపూర్ణ ఫలితాలు సాధ్యమవుతాయని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. ఈ బాధ్యత ప్రధానంగా అధికారులపైనే ఉంటుందని, పనిలో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రజాపాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బొంగ్లూర్ గేటు సమీపంలోని ప్రమీదా గార్డెన్స్‌లో నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అబ్దుల్లాపూర్ మెట్టు, మంచాల, యాచారం, ఇబ్రహీంపట్నం మండలాల వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. సమావేశ ప్రారంభంలో ముఖ్యమంత్రి సందేశాన్ని ఆర్డీవో అనంతరెడ్డి చదివి వినిపించారు. అనంతరం గ్రామ, మండల స్థాయిలో మార్చి 6 నుంచి అమలవుతున్న కార్యక్రమాలపై





ఎమ్మెల్యే సమగ్రంగా సమీక్ష చేపట్టారు. పలు సంక్షేమ పథకాల అమలుపై అధికారులను ప్రశ్నిస్తూ వివరాలు తెలుసుకున్నారు. ఇందిరమ్మ గృహాలు, గృహజ్యోతి, రైతు భరోసా, పెన్షన్లు, డ్వాక్రా రుణాలు వంటి కీలక పథకాల పురోగతిని ప్రత్యేకంగా పరిశీలించారు. పేదల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకు అనుగుణంగా ప్రతి అర్హుడికి లబ్ధి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తేనే ప్రజలకు సేవలు సమర్థవంతంగా అందుతాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం కనబరిస్తే సహించబోమని మరోసారి హెచ్చరించారు.

ఈ సందర్భంగా వ్యవసాయం, వైద్య ఆరోగ్యం, ఐసీడీఎస్, ఐకేపీ, ఉద్యానవనం తదితర విభాగాలు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను ఆయన సందర్శించి, వాటి పనితీరును ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అన్ని శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు



# బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనకు నిరంజన్ రెడ్డి ఆహ్వానం

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 2:-
ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని తొర్రూర్ గ్రామంలో నిర్వహించనున్న బీరప్ప స్వామి అమ్మవార్ల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం సందర్భంగా ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డిని కురుమ సంఘం నాయకులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యక్రమాల నిర్వహణకు భాగంగా నిరంజన్ రెడ్డి రూ.50,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ నెల 4వ తేదీ నుంచి 14వ తేదీ వరకు పది రోజుల పాటు తొర్రూర్ గ్రామంలో భక్తిశ్రద్ధలతో ఈ మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు కురుమ సంఘం ప్రతినిధులు తెలిపారు. గ్రామ ప్రజల సమిష్టి సహకారంతో పూజలు, హోమాలు, ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.ఈ ఆహ్వాన కార్యక్రమంలో కురుమ సంఘం పెద్దలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. పెద్ద కుర్మ సాగ లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేకం లక్ష్మి, జంగయ్య, లింగం, శ్రీశైలం, యాదగిరి, రాజు, ఎల్లయ్య తదితరులు ఈ సందర్భంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆకాంక్షించారు

# పిల్లల భవిష్యత్తుపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి,

## అదనపు కలెక్టర్ కిరణ్మయి

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 2:-
రంగారెడ్డి జిల్లా: పిల్లల ఎదుగుదలపై తల్లిదండ్రులు నిరంతరం దృష్టి సారిస్తూ, వారి ప్రవర్తనను సమీక్షిస్తూ ఆధునిక సవాళ్ల నుంచి రక్షించాల్సిన అవసరం ఉందని జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి పేర్కొన్నారు.
శనివారం షాద్‌నగర్‌లోని రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్మయి, స్థానిక శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్‌తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
కార్యక్రమం రాష్ట్ర గీతంతో ప్రారంభమై, ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సందేశాన్ని వినిపించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమ శాఖల అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. సభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శాఖల స్టాళ్లను ముఖ్య అతిథులు సందర్శించారు.
ఈ సందర్భంగా కిరణ్మయి మాట్లాడుతూ పిల్లలను సెల్‌ఫోన్లకు అతుక్కుపోకుండా నియంత్రించడం తల్లిదండ్రుల బాధ్యత అని సూచించారు. వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సరైన మార్గదర్శకత్వం ఇవ్వాలని తెలిపారు. ముఖ్యంగా 14 సంవత్సరాలు దాటిన బాలికలకు గర్భాశయ క్యాన్సర్ నివారణలో భాగంగా హెచ్‌పివి (న్యూఎ) టీకా వేయించడం అవసరమని పేర్కొన్నారు. ఈ టీకా సురక్షితమై దీర్ఘకాలిక రక్షణను అందిస్తుందని వివరించారు.



మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తోందని, మహిళా సంఘాలు ఈ అవకాశాలను వినియోగించుకుని స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని సూచించారు. కుటీర పరిశ్రమల ప్రోత్సాహంతో మహిళలు ఆర్థికంగా బలపడేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అనుమానాస్పద లింకులు, ఓటీపీలు పంచుకోవద్దని, మోసపోయినట్లయితే వెంటనే 1930 లేదా 1908 నంబర్లకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారుదారులు సీట్‌బెల్ట్ వినియోగించాలని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు. శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ విద్యా రంగానికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం పలు సంస్కరణలు చేపడుతోందని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటు



ద్వారా విద్యా ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని తెలిపారు. విద్యా వ్యవస్థలో మార్పులు చోటుచేసుకుంటున్నాయని అన్నారు.
మహిళల సంక్షేమానికి ఉచిత బస్సు సౌకర్యం, గృహజ్యోతి ద్వారా ఉచిత విద్యుత్, తక్కువ ధరలో గ్యాస్ సిలిండర్, రైతులకు రైతు భరోసా, పెన్షన్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల పంపిణీతో పేదల జీవితాల్లో మార్పు వస్తోందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలకు రూ.238 కోట్లకు పైగా వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరి బస్వాం, వైస్ చైర్మన్ అందే మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, ఏసిపి లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ సునీత, మండల విద్యాధికారి మనోహర్, ఫరూక్ నగర్ మండల తహసీల్దార్ నాగయ్య, ఎంపీడీవో బన్సీలాల్, ఇతర అధికారులు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఐక్య పోరాటం, వనస్థలిపురంలో యూనియన్ పిలుపు

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 2:-
వనస్థలిపురం రైతు బజార్‌లో చిరు వ్యాపారస్తులు, తోపుడుబండి కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశం కార్మిక హక్కుల పరిరక్షణకు బలమైన పిలుపునిచ్చింది.






ఈ సమావేశం యూనియన్ అధ్యక్షుడు మల్లయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశంలో రైతుబజార్ యూనియన్ కోశాధికారి తడబోయిన కృష్ణమూర్తి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, కార్మికుల హక్కులను హరిస్తున్న నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. 2014లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్మిక వ్యతిరేక విధానాలు అమలవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భారత కార్మిక వర్గం ఎన్నో త్యాగాల ఫలితంగా సాధించుకున్న 8 గంటల పని దినం, సమ్మె హక్కు, సరైన జీతభత్యాలు, సంక్షేమ పథకాలు వంటి హక్కులు కోల్పోయే ప్రమాదంలో ఉన్నాయని ఆయన తెలిపారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ వల్ల మళ్లీ బ్రిటిష్ కాలం నాటి పరిస్థితులు తిరిగి వస్తున్నాయని విమర్శించారు.1886లో అమెరికాలోని చికాగోలో జరిగిన కార్మిక ఉద్యమం, అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో సాధించిన 8 గంటల పని దినాన్ని కాపాడుకోవడం కోసం కార్మికులు మరోసారి పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. 140వ మే డే సందర్భంగా మే 1 నుండి 7 వరకు పోరాట వారాన్ని ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో చంద్రకళ, కాశమ్మ, నగేష్, మహేష్, సాయి, సీతారాం, ధనరాజు తదితరులు పాల్గొన్నారు

# వెయ్యి రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించుతాం

## -తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 2:-
హైదరాబాద్: తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో నిర్వహించిన "మీట్ ది ప్రెస్" కార్యక్రమంలో పాల్గొని పలు కీలక రాజకీయ అంశాలపై స్పందించారు. ఈ సందర్భంగా ఆమె చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.
విద్య, వైద్యం ఉచితంగా అందించకపోతే ప్రజలు తీవ్రంగా స్పందించాలని ఆమె వ్యాఖ్యానించారు. తమ పార్టీ ప్రకటించిన "పాంచజన్యం"లోని ఐదు ప్రధాన హామీలను అమలు చేయకపోతే తానును అమరవీరుల స్థూపం వద్ద స్తంభానికి కట్టేసి శిక్షించాలనే స్థాయిలో బాధ్యత తీసుకుంటానని పేర్కొన్నారు. హామీలు ఇవ్వడానికి ముందు ఆర్థిక నిపుణులతో చర్చలు జరిపినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదాయంలో లక్ష కోట్ల రూపాయలు ప్రాధాన్యత అంశాలకు కేటాయిస్తే విద్య, వైద్యం ఉచితంగా అందించడం సాధ్యమని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలు తమ ఆదాయంలో పెద్ద భాగాన్ని విద్య, వైద్యం కోసం ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సంకల్పం ఉంటే సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం సాధ్యమేనని చెప్పారు. అధికారంలోకి వచ్చిన తరువాత తల్లి మాదిరి పాలన అందిస్తామని తెలిపారు.
కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసిన కవిత, వెయ్యి రోజుల్లో ఆ ప్రభుత్వాన్ని గద్దె దించుతామని ప్రకటించారు. ప్రజలకు మేలు చేయాలనే దృక్పథం ప్రస్తుత ప్రభుత్వానికి లేదని ఆరోపించారు.
కేసీఆర్‌పై చేసిన విమర్శలపై స్పందిస్తూ, అవి కేవలం రాజకీయ నాయకుడిగా బీఆర్ఎస్ అధ్యక్షుడిపై మాత్రమేనని స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా తండ్రితో ఎలాంటి విభేదాలు లేవని తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత అనేక అవకాశాలు వృథా అయ్యాయని, ముఖ్యంగా నీటి వనరుల వినియోగం, ఉద్యోగాల భర్తీ విషయంలో లోపాలు జరిగాయని విమర్శించారు.
పార్టీ పేరుపై జరిగిన వివాదాల గురించి మాట్లాడుతూ, వ్యూహాత్మకంగానే పేరు మార్పులు జరిగాయని చెప్పారు. టీఆర్ఎస్ అనే పేరు రావడం యాదృచ్ఛికం కాదని, దైవ సంకల్పంగా భావిస్తున్నానన్నారు.
బీజేపీ, కాంగ్రెస్ పార్టీలపై విమర్శలు చేస్తూ, ముందుగా తెలంగాణకు న్యాయం చేసే చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులకు జాతీయ హోదా సాధించాలని డిమాండ్ చేశారు. తమ పార్టీపై వస్తున్న విమర్శలను పట్టించుకోమని స్పష్టం చేశారు.
మహిళల పాత్రపై ప్రత్యేకంగా స్పందిస్తూ, తమ పార్టీలో కనీసం 33 శాతం సీట్లు మహిళలకు కేటాయిస్తామని తెలిపారు. మహిళలు సమర్థంగా పాలన నడిపే సామర్థ్యం కలిగి ఉన్నారని పేర్కొన్నారు. భవిష్యత్ రాజకీయ వ్యూహాలపై మాట్లాడుతూ,




భావసారూప్యం ఉన్న పార్టీలతో మాత్రమే పొత్తులు పెట్టుకుంటామని తెలిపారు. రాష్ట్రాల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని, డీలిమిటేషన్ అంశంపై సమాన ఓటింగ్ హక్కులు అవసరమని అభిప్రాయపడ్డారు.
మాజీ మావోయిస్టులు ప్రజాస్వామ్య వ్యవస్థలోకి వచ్చి రాజకీయ పార్టీల్లో చేరాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాల సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.
ప్రజలు కొత్త రాజకీయ ప్రత్యామ్నాయాలను ఆదరిస్తారని విశ్వాసం వ్యక్తం చేసిన కవిత, తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రకటించిన హామీలన్నింటినీ అమలు చేస్తామని తెలిపారు.



# హైదరాబాద్‌లో ప్రధాని సభ విజయవంతానికి బీజేపీ సన్నాహాలు



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 2:-
ఈ నెల 10వ తేదీన నరేంద్ర మోదీ హైదరాబాద్‌కు రానున్న సందర్భంగా, సికింద్రాబాద్‌లో నీ పరియడ్ గ్రౌండ్ లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ నాయకులు, శ్రేణులు కసరత్తు ప్రారంభించారు. ఈ మేరకు ఉమ్మడి బి.ఎన్.రెడ్డి నగర్ విభాగం పరిధిలో పార్టీ శ్రేణులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మేడ్చల్ జిల్లా బాధ్యుడు, ఎల్బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గ బాధ్యుడు సామ రంగారెడ్డి, బి.ఎన్.రెడ్డి నగర్ విభాగం మాజీ నగర పాలక సభ్యుడు మొద్దు లచ్చి రెడ్డి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు నందికొండ గీతారెడ్డి, విభాగ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రావు, జిల్లా మండలి సభ్యుడు శ్రీధర్ రావు, మాజీ మండలి సభ్యుడు అంజన్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.
సభను విజయవంతం చేయడానికి అవసరమైన ఏర్పాట్లు, కార్యకర్తల సమన్వయం, ప్రజల భారీ హాజరు వంటి అంశాలపై నాయకులు చర్చించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహేశ్వరం నియోజకవర్గంలో ఘనంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సభ

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 2:-
రంగారెడ్డి జిల్లా: మార్చ్ 6 నుండి జూన్ 12 వరకు కొనసాగుతున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి సభలలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గ సమావేశం శనివారం కాకి ఈశ్వర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించబడింది. ఈ సమావేశానికి తెలంగాణ పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.



కార్యక్రమానికి ముందుగా తెలంగాణ గీతాన్ని ఆలపించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని చదివి వినిపించారు. అనంతరం సభలో ప్రజా ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై వివరాలు తెలియజేశారు. వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న ప్రజల వివరాలను కూడా ప్రదర్శించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలపాలనే లక్ష్యంతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేస్తూ ప్రతి పౌరుడికి ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ హామీ పథకాలతో పాటు కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ కొనసాగుతున్నదన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి గృహాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మహిళా సాధికారత కోసం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేసి వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తున్నట్లు వివరించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్య, వైద్య సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. రైతు భరోసా, గృహ జ్యోతి, మహాలక్ష్మి వంటి పథకాలు ప్రజలకు చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, తహసీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కోరకల్లు గ్రామంలో, బొడ్రాయి పండగ



ములుగు జిల్లా, వాజేడు
, కోరకల్లు గ్రామంలో, బొడ్రాయి పండగ నిర్వహిస్తున్న గ్రామ పెద్దలు. 01/05/2026 శుక్రవారం రోజున మొదటి రోజు భాగంగా , కోరకల్లు గ్రామానికి శ్రీలక్ష్మి,భూలక్ష్మి, శ్రీ భువనేశ్వర స్వామి సమేత, మరియు ఎర్రమ్మ పోచమ్మ, మైసమ్మ, నాగులమ్మ,గ్రామ దేవతలకు గ్రామ తోరణం పురోహితులు చేపట్టారు. అలాగే బొడ్రాయి పండుగ రెండోరోజు భాగం లో, శనివారం రోజున, కోరకల్లు గ్రామంలో యాగశాల నందు గ్రామ పుణ్య దంపతులచే బ్రహ్మశ్రీ కిస్టోజు రవీంద్ర చార్యులు మరియు పురోహితులు హోమ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ఆదివారం రోజున శ్రీ శ్రీలక్ష్మి భూలక్ష్మి శ్రీ భువనేశ్వర స్వామి బొడ్రాయి స్థాపన కార్యక్రమం చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో, గ్రామ పెద్దలు మరియు గ్రామ ఆడపడుచులు అందరూ పాల్గొన్నారు.

## వాణిజ్య గ్యాస్ ధర పెంచి సామాన్యుని నడ్డి విరిచిన కేంద్రం..

**-ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై.నరోత్తం..**

జహీరాబాద్ కమర్షియల్ గ్యాస్ ధర పెంపుతో సామాన్యుడిపై పెను భారం పడింది కమర్షి యల్ గ్యాస్ ధరను ఒక్క సారిగా సుమారు రూ.1000 పెంచడంతో హోటళ్లు,చిన్న చిన్న వీది వ్యాపారులపై తీవ్రమైన భారం పడింది, ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై.నరోత్తం అన్నారు. ఎన్నికలు ముగిసి 24 గంటలు కాగానే కేంద్రం ఈ నిర్ణయం తీసుకోవడం అంటే సామాన్య ప్రజలను మోసం చేయడమే. కేవలం రెండు నెలల్లోనే సిలండర్ ధరను రూ.1303 పెంచి ప్రజల నడ్డి విరవడం దారుణం అన్నారు.దేశంలో ఇంధన నిల్వలకు ఎలాంటి కొరత లేదని అంతా బాగుందని ప్రజలను నమ్మిస్తూనే ఇలా దొంగ చాటుగా భారీ ఎత్తున భారం మోపడం కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనం,దేశం క్లిష్టమైన యుద్ధ.ఆందోళన పరిస్థితిని ఎదుర్కొంటున్నది అన్నారు..ప్రపంచ మార్కెట్లో ముడి చమురు ధరలు పెరుగుతున్నాయి. ఇలాంటి సమయంలో ప్రజలకు భరోసా ఇవ్వాల్సిన కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్,గ్యాస్ ధరల బారాన్ని మోపే సంకేతాలు ఇవ్వడం చాలా ఆందోళనకరం. ఇప్పటికే రైతు,కార్మికుడు, చిన్న వ్యాపారి,గృహిణి ఇబ్బంది పడ్తున్నారు అని తెలిపారు.కేంద్రం పెంచిన వాణిజ్య గ్యాస్ ధరను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు.




## మున్సిపల్ కోఆప్షన్ సభ్యులను సన్మానించిన 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు

సదాశివపేట
సదాశివపేట మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఐనా మునిపల్లి సత్యనారాయణ, ఎగమామిడి అనంతమ్మ, మహమ్మద్ రహమాత్, సీమా సుల్తానలను 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాసేవలో నిబద్ధతతో పని చేసి మున్సిపాలిటి అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలులో అందరూ సమిష్టిగా పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతుందని తెలిపారు.కోఆప్షన్ సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి సహకరిస్తున్న నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవ చేస్తామని



హామీ ఇచ్చారు. ఇట్టి సందర్భంగా పులిమామామిడి మమత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి ఎప్పటికైనా ఉన్నత పదవులు లభిస్తాయని దీనిని దృష్టిలో ఉంచుకొని నాయకులు కార్యకర్తలు పార్టీ కోసం కష్టపడాలని అన్నారు. ఇక ముందు కూడా అందరికి పదవులు లభిస్తాయని నిర్మల మేడం చెప్పినట్లు ఎవ్వరు కూడా నారాజు కాకుండా పనిచేయాలని అన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిజిఐఐసి చైర్మన్ తూర్పు నిర్మలా జగ్గారెడ్డి పాల్గొని ఎన్నికైన సభ్యులందరికి



పూలమాలలు వేసి, శాలువాలు కప్పి హార్దిక శు భాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమం మున్సిపల్ కమీషనర్ టి.శివాజీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మునిపల్లి అంజమ్మ, వైస్ చైర్మన్ రేణుక చిరంజీవి, వార్డు కౌన్సిలర్లు పాతదొడ్డి అనిత, లక్ష్మి ప్రియ, గోపి ప్రియాంక, రోజా గౌడ్, లావణ్య, వాజీద్, కుతేజఫాతిమ, గౌసియా బేగం, బేగరి అరుణ్, ఎరుకల నర్సింలు, శజ్జి భాయ్, మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## మాచునూర్ పాస్టర్ గుండెపోటుతోమృతి





జహీరాబాద్
, మెథడిస్ట్ సీనియర్ పాస్టర్ పీచేరేగడి గ్రామ వాస్తవ్యులైన రెవ. రాజ్ కుమార్ శనివారం ఉదయం 6 గంటలకు గుండెపోటుతో మృతి చెందినట్లు తెలిపారు. అయన మృతి తో జహీరాబాద్ నియోజకవర్గం లోని క్రిస్టియన్ సోదరీ సోదరీమణులు సంతాపం తెలిపారు.
అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు మచ్నూర్ గ్రామ పాస్టర్, పీచెర్యాగడి గ్రామానికి చెందిన రె.వ. రాజ్ కుమార్ మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న శాసనసభ్యులుకొనింటి మాణిక్ రావు వారి నివాసానికి చేరుకొని పార్థివదేహానికి నివాళాలు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఎమ్మెల్యే తో పాటుగా మాజి మార్కెట్ చైర్మన్ రామకృష్ణ రెడ్డి,ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మాజి సర్పంచ్ రవికిరణ్, తదితరులు పాల్గొన్నారు....పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై.నరోత్తం..కోహిర్ మండలం పీచర్యాగడ్ గ్రామంలో పాస్టర్ రెవ రాజు కుమార్ మరణించిన విషయం తెలిసి ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై.నరోత్తం వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుబూతుని తెలియజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వామిదాస్,రాజ్ కుమార్, చిన్నా,మల్లేశం,తదితరులు ఉన్నారు



# స్నేహానికి నిదర్శనం

## మృత మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన 10వ తరగతి మిత్రులు
## కష్టకాలంలో తోడుగా ఉంటామని మాటిచ్చిన 2003-04 బ్యాచ్ క్లాస్‌మేట్స్...



జహీరాబాద్ మే 02,
సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం చింతలగట్టు గ్రామంలో హృదయాన్ని తాకే ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మహమ్మద్ సర్వర్ ఇటీవల హార్ట్ స్ట్రోక్‌తో ఆకస్మికంగా మృతి చెందాడు. కుటుంబానికి అతడే ప్రధాన ఆదారం కావడంతో భార్యతో పాటు నలుగురు చిన్నారులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. కుటుంబం ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఈ దుర్వార్త తెలుసుకున్న సర్వర్ 10వ తరగతి స్నేహితులు వెంటనే స్పందించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. తమకు తోచినంతగా విరాళాలు సేకరించి శుక్రవారం రాత్రి మృతుడి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా సర్వర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పి అండగా నిలిచారు.
అంతేకాకుండా భవిష్యత్తులో కూడా ఎలాంటి సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని, తమ వంతు సహాయం ఎల్లప్పుడూ కొనసాగుతుందని మిత్రులు హామీ ఇచ్చారు. కష్టకాలంలో స్నేహితులు ముందుకు రావడం నిజమైన స్నేహబంధానికి నిదర్శనమని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.
ఈ సహాయక కార్యక్రమంలో దిగ్వాల్ లో చదువుకున్న 20032004 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు, చింతలగట్టు గ్రామ సర్పంచ్‌తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. స్నేహితుల ఈ సహాయం మృతుడి కుటుంబానికి కొంత ఊరటను కలిగించగా, సమాజంలో మానవత్వం ఇంకా నిలిచివుందని మరోసారి నిరూపించింది.

# 140 వ ప్రపంచ కార్మికుల దినోత్సవంలో 8 గంటలు పని విధానం ఉండాలి

మంత్రాలయం మే 2: మంత్రాలయం మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమానికి సిఐటియు మండల అధ్యక్షులు విశాలాక్షి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు నాయకులు హెచ్ జయరాజు మాట్లాడుతూ 1886లో అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు 12 గంటలకు వ్యతిరేకంగా 8 గంటలు పని విధానం ఉండాలని ఎంతో త్యాగాలు చేసి ప్రాణాలర్పించి 8 గంటల పని దినాలు మే ఒకటో తేదీ సాధించుకోవడం జరిగింది ఆస్ఫూర్తితోనే ప్రపంచవ్యాప్తంగా మే ఒకటో తేదీ ప్రపంచ కార్మిక మేడే దినోత్సవం జరుపుకోవడం జరిగింది బ్రిటిష్ సామ్రాజ్యవాదులను ఎదిరించి కార్మిక చట్టాలను కార్మికులకు అనుకూలంగా చట్టాలను సాధించుకుంటే ఈరోజు కేంద్ర ప్రభుత్వం ఆ చట్టాలను రద్దుచేసి కార్మిక వ్యతిరేక చట్టాలను మూడు లేబర్ కోడ్లను తీసుకురావడం చాలా దుర్మార్గమైన విషయమని వారు అన్నారు తక్షణమే కార్మిక వ్యతిరేక లేబర్ రోడ్లను రద్దుచేసి కార్మిక చట్టాలను అమలు చేయాలని కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని వారు అన్నారు కార్మికులకు వ్యతిరేక చట్టాలు అమలు చేస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పుట్టగతులు ఉండవని మేడే



సందర్భంగా వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిఐటియు నాయకులు బి అనిల్ సురేషటీ ప్రాణేష్ దావీదు రఘు పంచాయతీ కార్మికులు ప్రకాశం ప్రసంగి అంగనవాడి కార్యకర్తలు ఎస్ ఇందిరా ప్రమీల లావణ్య సునీత తులసి కవిత భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు



## భక్తిశ్రద్ధలతో సాగిన బాపట్ల క్షీర భావనారాయణ స్వామి రథోత్సవం పాల్గొన్న ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్

బాపట్ల, జిల్లా ఇన్చార్జి రేపల్లె ప్రతినిధి బాపట్ల పట్టణంలోని చారిత్రాత్మక శ్రీమత్సుందరవల్లీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ క్షీర భావనారాయణ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన దివ్య రథోత్సవం (తిరునాళ్ల) అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకలో లి బాపట్ల పార్లమెంట్ సభ్యులు లోక్‌సభ ప్యానెల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్ లి పాల్గొని స్వామివారిని దర్శించుకొని, రథోత్సవ ప్రారంభ వేడుకల్లో భాగస్వాములయ్యారు.ఈ కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు కలెక్టర్ వి. వినోద్ కుమార్ , ప్రజా ప్రతినిధులు , భక్తులు పాల్గొన్నారు.

## నూతనంగా పొలిట్ బ్యూరో సభ్యులు గా నియమితులై మంత్రి బి.సి.జనార్ధన్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలిపిన APSSDCL చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి గారు & టిడిపి నాయకులు.

గౌరవనీయులు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ బి.సి.జనార్ధన్ రెడ్డి గారు తెలుగుదేశంపార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు గా నియమితులై, ప్రమాణస్వీకారం పూర్తి చేసుకున్న తరువాత మొదటిసారిగా బనగానపల్లె కు విచ్చేసిన సందర్భంగా వారిని వారి స్వగృహం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి గారు. టిడిపి నాయకులతో మర్యాదపూర్వకంగా



కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆర్.ఈ.రాఘవేంద్ర, పోలూరు రాఘవ రెడ్డి, తెలుగుదేశం యువ నాయకులు ధర్మవరం మన్నె గౌతమ్ కుమార్ రెడ్డి,గంధం శ్రీనివాసులు, గండికోట రామ సుబ్బయ్య, బేతంచేర్ల సింగిల్ విండో చైర్మన్ ఉన్నాం చంద్రశేఖర్, వై.శేషావలి చౌదరి, విజయ్,యాపదిన్నె రామిరెడ్డి, ఉంగరాగుండ్ల రాముడు,ఉంగరానిగుండ్ల మద్దయ్య ,పోలూరు చైతన్య, సిటి కేబుల్ కిరణ్, రంగాపురం వెంకటరాముడు, నంద్యాల మధు, కాశీ విశ్వనాథ్ మరియు తదితరులు పాల్గొన్నారు

## వేసవి సెలవులలో పాఠశాలలు తెరిస్తే చర్యలు- రేపల్లె ఎంఈఓ సురేష్..

రేపల్లె



వేసవి సెలవులలో విద్యార్థులకు తరగతులు నిర్వహించే పాఠశాల పరిచర్యలు తీసుకుంటామని రేపల్లె మండల విద్యాశాఖ అధికారి కె సురేష్ బాబు తెలిపాడు రేపల్లెలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని పాఠశాలలకు ఈనెల 24 ఉంది సెలవులు ప్రకటించిందని తెలిపారు ఈరోజులలో ఎటువంటి తరగతులు సమ్మర్ క్యాంపులు అదనపు క్లాసులు నిర్వహించకూడదన్నారు నిబంధనలు పాటించని పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎంఈఓ హెచ్చరించారు

## దేవాలయాలలో హనుమాన్ జయంతి ఉత్సవాలు నిర్వహించుకోవాలి :- పొన్నపల్లి సత్యనారాయణ:-

బాపట్ల జిల్లా ప్రతినిధిసమరసత సేవా ఫౌండేషన్ భట్టిప్రోలు మండల సమావేశం ఐలవరం శ్రీ మార్కండేయేశ్వర దేవస్థానంలో జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా సంస్కృతి ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మండల కమిటీ సభ్యులు హిందువుల లో కుల భేదాలు లేకుండా ఐక్యత సాధిస్తూ హిందూ ధర్మ రక్షణకు పాటుబడాలని అన్నారు. మే 12 తేదీ హనుమాన్ జన్మదిన వేడుకలు ప్రతి రామాలయం, దేవాలయాలలో నిర్వహించుకోవాలన్నారు. 1,31 తేదీలు పౌర్ణమి సామూహిక హారతులు, జిల్లా మహిళా కన్వీనర్ బొలగాని విజయలక్ష్మి మాట్లాడుతూ 9వ తేదీ రెండవ శనివారం సత్సంగం ,13, 27 తేదీలలో ఏకాదశి నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించాలని తెలియజేశారు. మహిళలు దేవాలయాలలో వారం వారం భజనలు నిర్వహించాలని సామూహిక హారతి సత్సంగాల్లో పాల్గొనాలని తెలియజేశారు.
. ఈ కార్యక్రమంలో , జిల్లా ప్రభుత్వ సంబంధాల



ప్రముఖ్ బొలగాని వెంకటేశ్వర్లు, ధర్మ ప్రచారక్ లు జంజనం హేమశంకరరావు, చింతల మురళీకృష్ణ గ్రామ కన్వీనర్ మాచర్ల రంగారావు,రాచాబత్తుని మాధవ కృష్ణ కౌతరపు సుబ్రహ్మణ్య ప్రసాద్ కొడాలి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నా

## ప్రభుత్వ మొండివైఖరిపై ధ్వజమెత్తిన సిపిఎం

**-ఉపాధి కూలీల సమరశంఖం: కూలి. 600 చేయాలి, - ఉపాధి కూలి పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి..**

**- నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్న మా కూలి పెంచారా? -చేసిన పనికి డబ్బులు సకాలంలో రాక కూలీలు తీవ్ర ఇబ్బందులు.**

వి.ఆర్. పురం, మే 2
పోలవరం జిల్లా వి ఆర్ పురం మండలం లో ఉపాధి హామీ కూలీల కష్టాలను చూస్తూ కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లు మూసుకుని ఉండటం సిగ్గుచేటని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సోయం చిన్నబాబు మండిపడ్డారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్న తరుణంలో, కనీస వేతనం పెంపు లేకపోగా. చేసిన పనికి డబ్బులు సకాలంలో రాక కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు, వారు మాట్లాడుతూ ప్రభుత్వ తీరును ఎండగట్టారు.అప్పుల ఊబిలోకి కూలీలునెలల తరబడి కూలీ డబ్బులు చెల్లించకపోవడంతో, తాము చేసిన పనికి కూలీ వస్తుందో రాదో అనే ఆందోళనలో కార్మికులు ఉన్నారని చిన్న బాబు పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త విధానాల వల్ల కూలీలకు కనీస



వసతులు కూడా అందడం లేదని, ఇది పూర్తిగా కార్మిక వ్యతిరేక విధానమని విమర్శించారు. ప్రభుత్వాలు ఇప్పటికైనా కళ్లు తెరిచి, కూలీల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ, నిలిచిపోయిన ఉపాధి కూలీ డబ్బులను తక్షణమే పూర్తిస్థాయిలో చెల్లించాలి. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజువారీ వేతనాన్ని రూ. 600లకు పెంచాలి. ఎండల తీవ్రత దృష్ట్యా కూలీలకు 30% సమ్మర్ అలవెన్స్ వెంటనే అందించాలి. పని ప్రదేశాల్లో సాంకేతిక ఇబ్బందులకు కారణమవుతున్న 'రెండు పూటల పేస్ యాప్' విధానాన్ని వెంటనే రద్దు చేయాలి. కూలీలకు పనికి సంబంధించిన 'పే



స్లిప్పులు' ఇచ్చే విధానాన్ని పక్కాగా అమలు చేయాలి. పని ప్రదేశాల్లో మజ్జిగ, మంచినీరు, టెంట్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రథమ చికిత్స కిట్లను అందుబాటులో ఉంచాలి. వేతనాల చెల్లింపులో జాప్యం జరిగితే, అపరాధ రుసుముతో (వడ్డీతో) కలిపి చెల్లించాలి.ఈ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైతే, రాబోయే రోజుల్లో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని ఆయన అన్నారు.




## కంటి చూపే.... ప్రధానం

### 3వ రోజు కొనసాగిన ఉచిత కంటి వైద్య శిబిరం....

పత్తికొండ
పత్తికొండ:ప్రపంచాన్ని చూడాలన్న కంటి చూపే ప్రధానమని తిరుపతి సిమ్స్ ఆస్పత్రి కార్డియాలజిస్ట్ డాక్టర్ పి.రామారావు తెలిపారు. శనివారం పత్తికొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్వ విద్యార్థులు మరియు యువ స్పందన సొసైటీ ఆధ్వర్యంలో 3వ రోజు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. చెన్నై శంకర నేత్రలాయ కంటి ఆసుపత్రి, బెంగళూరు చిట్టెం హనుమాన్ ప్రసాద్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన "ఉచిత కంటి వైద్య శిబిరాన్ని" తిరుపతి స్విమ్స్ కార్డియాలజిస్ట్ డాక్టర్ రామారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చెన్నై శంకర నేత్రాలయ ఆసుపత్రి వారు అత్యాధునిక పరికరాలతో కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల 1976 మొదటి బ్యాచ్ పూర్వ విద్యార్థులు సింగరి శివయ్య, కిష్టప్ప ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉచిత కంటి వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు బెంగళూరు వాసవి అన్నదాన ట్రస్టు నిర్వాహకులు సీతారామ్ మజ్జిగ పంపిణీ చేశారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో దాదాపు 145 మందికి వైద్య పరీక్షలు చేశామని శంకర నేత్రాలయ ఆసుపత్రి కోఆర్డినేటర్స్ అరులు, నీరంజాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అడ్వకేట్ సురేష్ కుమార్, లెక్చరర్ వీరేశప్ప, యువ స్పందన సొసైటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు సురేంద్ర, లక్ష్మన్న, సెక్రటరీ నాగరాజు, సభ్యులు రమేష్, గిరి, రహిమాన్, జిలాన్, రాజేశ్వరి, వాలంటీర్లు, ఆసుపత్రి సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## అన్నవరం వాగు వద్ద నిర్మిస్తున్న తాత్కాలిక వంతెన పనులను చరవేగంగా పూర్తి చేయ్యాలి.

- బిజెపి జిల్లా కార్యదర్శి బొర్రా కామేశ్వరి డిమెండ్
- వరద నీరు అతి వేగంగా వచ్చే పెద్దవాగు నాణ్యత లేకుంటే ప్రమాదం.
- ఏఈ, జెఈ సంబంధిత అధికారులు ఈ విషియం పై స్పందించాలి.
- బిజెపి జిల్లా కార్యదర్శి బొర్రా కామేశ్వరి ప్రభుత్వాన్ని కోరారు.

వి ఆర్ పురం మే 2



విఆర్ పురం మండలం అన్నవరం ఉమ్మడివరం మధ్య నిర్మిస్తున్న తాత్కాలిక డ్రైవర్షన్ పనులు జూన్ కల్లా పూర్తి చేయాలని బిజెపి జిల్లా కార్యదర్శి బొర్రా కామేశ్వరి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. సుమారు కోటి 10 లక్షలు నిధులు హెచ్చించి నిర్మిస్తున్న పనులు నాణ్యత ప్రమాణాలు తో త్వరగా పూర్తి చేయాలని పనులు ముమ్మరం చేయకపోతే వర్షాలు వస్తే మరలా ఇబ్బందులు పడతారని ఆమె ఆవేదన వెలిబుచ్చారు ఈ వాగు అతి పెద్ద వాగు నాలుగు గ్రామాల పైనుండి గిట్టల పైనుండి నీరు ప్రవహిస్తూ బ్రిడ్జి మీదుగా వస్తాది కాబట్టి తక్షణం అన్నవరం వాగుపై నిర్మిస్తున్న తాత్కాలిక వంతెనను యుద్ధ ప్రాతి పదికిన నిర్మించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు

## ఆదోని జిల్లాకి వ్యతిరేకంగా ఉన్న నాయకులకు రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుదాం



మంత్రాలయం మే 2:ఆదోని పశ్చిమ ప్రాంత ఐదు నియోజకవర్గాలు అభివృద్ధి చెందాలంటే ఆదోని జిల్లా కావాలని కోరుతూ ఆదోని జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 167వరోజు రిలే నిరాహార దీక్షలో, నల్లారెడ్డి, సుభాష్ చంద్రబోస్, ఉసేనప్ప, మల్లయ్య, పాస్టర్ దేవదాసు కూర్చోవడం జరిగింది రిలే నిరాహార దీక్షను ఉద్దేశించి జిల్లా సాధన జేఏసీ నాయకులు నల్లారెడ్డి, సుజ్ఞానమ్మ, బండారి హనుమంతు, మాట్లాడుతూ అన్ని అర్హతలు ఉన్న ఆదోనిని జిల్లా చేయాలని పాలక ప్రతిపక్షాలను డిమాండ్ చేస్తున్నాం మరియు ఐదు నియోజకవర్గాలు అభివృద్ధి చెందాలంటే పశ్చిమ ప్రాంత ప్రజలు వేరే రాష్ట్రాలకు వలస పోకూడదు అంటే విద్యా వైద్యం రావాలంటే 150 కిలోమీటర్ల దూరం ప్రయాణించడం ఆగాలంటే ఆదోని జిల్లా కావాలి ఆదోని జిల్లాపై పాలక ప్రత్యక్ష నాయకులకు ఎందుకు అంత కక్ష ఆదోని జిల్లా చేస్తే నాయకులకు వచ్చే నష్టం ఏమిటి ఆదోని జిల్లా చేసేందుకు ఏమీ అర్హత కావాలో అన్ని అర్హతలు ఉన్నాయి జిల్లా రాష్ట్రాలను దాటేందుకు రైలు మార్గాలు ఉన్నాయి గతంలో విదేశాలకు తెల్ల బంగారాన్ని ఎగుమతి చేసిన ఘనత ఆదోనికి ఉంది, తుంగభద్ర మా పక్కన ఉన్నది, మరియు ఆలూరు కు దేవరగట్టు చరిత్ర ఉంది, మంత్రాలయం కు రాఘవేంద్ర స్వామి చరిత్ర ఉంది, ఎమ్మిగనూరు కు నీలకంఠేశ్వర స్వామి చరిత్ర ఉంది, పత్తికొండ కు పులికొండ రంగస్వామి చరిత్ర ఉంది, ఆదోనికి మహాయోగి లక్ష్మమ్మ, రణమాండల ఆంజనేయస్వామి,జామియా మసీదు చరిత్ర ఉంది, ఇన్ని అర్హతలు ఉన్న మా ఆదోని జిల్లా ఎందుకు చేయటం లేదు జిల్లా చేయటంలో నాయకుల నిర్లక్ష్యాన్ని వీడి ఆదోని జిల్లా చేసి ఐదు నియోజకవర్గాల ప్రజల రుణం తీర్చుకుంటారని ఆదోని జిల్లా సాధన జేఏసీ ద్వారా కోరుచున్నాం, ఈ కార్యక్రమంలో, ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులు వైపి నాగరాజు, దాసరి గోవిందు,పి.ఎస్. వీరేష్, జేఏసీ మహిళా నాయకురాళ్ళు రూపమ్మ, కళావతి, లక్ష్మి, దేవి, ఆదోని జిల్లా సాధన జేఏసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుమ్మల బాలస్వామి, బైచిగారి తిమ్మన్న, దిబ్బనకల్ ఉసేనప్ప, గాజుల రామాంజనేయులు రామకృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు

# డివిజన్ స్థాయిలో ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహణ, ఏర్పాట్లు పూర్తి చేయాలి:

## - అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 2:-
రంగారెడ్డి జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 4వ తేదీ నుండి రెవెన్యూ డివిజన్ స్థాయిలో అమలు చేయనున్నందున సంబంధిత అధికారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి ఆదేశించారు.
శనివారం టెలీకాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీఓలకు మార్గదర్శకాలు జారీ చేసిన ఆయన, జీవో నెం.3 ప్రకారం ఇకపై ప్రతి సోమవారం ప్రతి డివిజన్‌లో ప్రజావాణి కార్యక్రమాన్ని ఆర్డీఓల ఆధ్వర్యంలో నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. కార్యక్రమం సమర్థవంతంగా జరిగేలా ముందస్తుగా డివిజనల్ స్థాయి అధికారులతో సమావేశాలు నిర్వహించి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు ఈ కార్యక్రమంపై విస్తృతంగా ప్రచారం చేయాలని కూడా ఆదేశించారు.అదేవిధంగా ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ప్రతి ఇంటికి వెళ్లి 18 సంవత్సరాలు పూర్తిచేసుకున్న వారి వివరాలను సేకరించాలని పేర్కొన్నారు. అలాగే డూప్లికేట్ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను గుర్తించి, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ధృవీకరించి తొలగింపు లేదా సవరణలు చేయాలని సూచించారు.ఓటరు జాబితా సవరణపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, వారిని చైతన్యపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి కోరారు.

# కార్మికులకు అండగా ఉంటాను

పులివెందల మే 02
**పులివెందుల అర్బన్ సీఐ శ్రీరామ్ మేడే సందర్భంగా భవన నిర్మాణ కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికులకు ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకువస్తే వారికి అండగా నిలుస్తామని తెలిపారు. పారిశ్రామిక యుగం తర్వాత అతి పెద్ద మార్పు మే డే అని, 8 గంటల పని దినం, పనికి తగ్గ వేతనం పోరాడి సాధించిన రోజు మే డే అని ఆయన అన్నారు. స్వతంత్ర శాస్త్రవేత్త రామిశెట్టి శివశంకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.**



# ఓ ఆర్ ఆర్ పై ఘోర ప్రమాదం బాధతో కల్వకుంట్ల తారక రామారావు భావోద్వేగం





హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 2:-
శంషాబాద్ సమీపంలో ఔటర్ రింగ్ రోడ్‌పై నిన్న జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం సిరిసిల్ల జిల్లాలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ దుర్ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం రాష్ట్రవ్యాప్తంగా ఆవేదన కలిగించింది. ఈ విషాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కల్వకుంట్ల తారక రామారావు, ఉస్మానియా జనరల్ హాస్పిటల్ మార్చురీ వద్దకు చేరుకుని మృతుల పార్థివదేహాలకు నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ, వారి దుఃఖాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన గుండె నిండిన బాధతో మాట్లాడారు. "ఒకే ప్రమాదంలో ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం ఎంతో దురదృష్టకరం. ఈ ఘటన నాకు తీవ్రంగా కలిచివేసింది. తమ కుటుంబ సభ్యులను కోల్పోయిన వారి బాధను మాటల్లో చెప్పలేం. ఈ కష్ట సమయంలో వారికి మనమంతా అండగా ఉండాలి," అంటూ భావోద్వేగానికి లోనయ్యారు. బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పుతూ, ప్రభుత్వం తరఫున అవసరమైన అన్ని విధాల సహాయం అందించాలని అధికారులను సూచించారు. ఈ విషాద ఘటనపై సమగ్ర విచారణ జరిపి, ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

# పదో తరగతి విజేతలకు ఘన సన్మానం, విద్యార్థులకు ప్రోత్సాహంగా బహుమతులు పంపిణీ ఐదవ వార్డు కౌన్సిలర్ జెర్కోని మమత, రాజు



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ప్రతినిధి మే 2:-
ఇబ్రహీంపట్నం: స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కౌన్సిలర్ జెర్కోని మమత ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమాన్ని జెర్కోని రాజు ప్రత్యేకంగా సమన్వయం చేసి విజయవంతం చేశారు. ఈ సందర్భంగా జెర్కోని మమత మాట్లాడుతూ, విద్యార్థులు సాధించిన ఈ విజయమే భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు బలమైన పునాది అవుతుందని పేర్కొన్నారు. కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ, వారు ఇంకా ఉన్నత విద్యలో రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు ప్రోత్సాహంగా నోట్‌బుక్స్, కాలేజ్ బ్యాగ్స్ పంపిణీ చేసి వారికి ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ మంద సుధాకర్, కొంగ్రు రవి, కొంగ్రు మహేష్, సోప్పరి కర్ణకర్, కొంగ్రు ప్రభు, నేనావత్ జలేందర్ (చిన్న), దయాచారి, చెనమోని శివప్రసాద్, చింతపట్ల యుగేందర్, కొంగ్రు శ్రీకాంత్, మంద సన్ని, ప్రమోద్, బండారి రమేష్, లడ్డు, మడుపు సన్నీ, కొంగ్రు వికాస్, శివ, పెద్దగారి సాయి, నిథిన్ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.స్థానిక ప్రజలు, తల్లిదండ్రులు కూడా ఈ కార్యక్రమానికి హాజరై విద్యార్థుల విజయాన్ని ఆనందంగా జరుపుకున్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో మరింత ప్రేరణ కలిగిస్తాయని వారు అభిప్రాయపడ్డారు.

# మేడే స్ఫూర్తితో ప్రజావ్యతిరేక విదేనాలపై సిపిఐ జిల్లా కౌన్సిల్ ఈదుల బుక్షం రెడ్డి పిలుపు.

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక,కార్మిక వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటం చేయాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ భిక్షం రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మర్రిగూడ మండల కేంద్రంలో మాట్లాడుతూ 8 గంటల పని దినం కోసం బానిసత్వ విముక్తి కోసం పెట్టుబడిదారి ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం రక్తం చిందించి సాధించుకున్న హక్కులను నేటి పాలకులు, కాలరాస్తున్నారని అగ్ర వ్యక్తం చేశారు. నాడు బ్రిటిష్ కాలంలో ఎన్నో త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను మోదీ ప్రభుత్వం తుంగలో తొక్కడం దుర్మార్గమన్నారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు కోర్డులను మార్చి, శ్రామికులను తిరిగి బానిసత్వంలోకి నెట్టేందుకు కుట్ర చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ చెక్కులకు కట్టబెడుతూ దేశ సంపదను దోచిపెడుతుందని ఆరోపించారు పెట్టుబడిదారులకు రాయితీలు ఇస్తూ సామాన్యులపై గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరల భారాన్ని మోపుతూ వేద మధ్యతరగతి వర్గాల పొట్ట కొడుతోందని విమర్శించారు కేంద్రం అవలంబిస్తున్న కార్పోరేట్ అనుకూల విధానాలను సమాజంలో చిచ్చుపెట్టి మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రతి కార్మికుడు పోరాడాలని పిలుపునిచ్చారు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగానికి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రెండో స్వాతంత్ర పోరాటానికి సిద్ధం కావాలని సామాజిక మార్పు కోసం శ్రామికలోకపు హక్కుల రక్షణ కోసం ప్రతి ఒక్కరూ పోలవరం కితం కావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కన్వీనర్ బుర్ర శేఖర్ కార్యవర్గ సభ్యులు ఆకుల రఘుమయ్య ఎరుకల నిరంజన్ జక్కల అంజయ్య, కొట్టాల సర్పంచ్ కలట్ల లింగయ్య తిరుగళ్లపల్లి ఉపసర్పంచ్ భూపతి రెడ్డి. జిల్లా బాలకిషన్ వెంకటయ్య బొల్లం యాదయ్య ఎర్ర సత్యం కొట్టం రాజయ్య తదితరులు పాల్గొన్నారు



# నాందేడ్ల భాస్కర్ రావు కు ఘన నివాళి



హైదరాబాద్, మే 02: మాజీ సీఎం స్వర్గీయ నాందేడ్ల భాస్కర్ రావు సంస్మరణ సభ శనివారం జూబ్లీహీల్స్ కన్వేన్షన్ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా అంబర్పేట నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ నేతలు ఆర్. లక్ష్మణ్ యాదవ్, పుల్లా నారాయణస్వామి, తొలుపునూరి కృష్ణాగౌడ్, ఎస్.హరినాథ్ రెడ్డి, దిలీప్ కుమార్ నేత, దేవిరెడ్డి విజితారెడ్డి తదితరులు పాల్గొని నాందేడ్ల భాస్కర్ రావు చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాస్కర్ రావు కుమారుడు, ఏపీ రాష్ట్ర మంత్రి నాదేండ్ల మనోహర్ రావు కుటుంబ సభ్యులను వారు ఈ సందర్భంగా పరామర్శించారు.







B.UPENDER
Sr. Marketing Director
Cell : 9392112739